అవును వాళ్లిద్దరు ఒకే అయ్యారు...

భీమిలి టికెట్లు ఆశించిన రాజబాబు, సందీప్ గంటాతో భేటీ
భీమిలిలో పట్టు బిగిస్తున్న గంటా వర్గం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాష్ట్రంలోనే భీమిలి నియోజకవర్గం టికెట్ ఎంపికపై తీవ్ర కసరత్తు జరిగింది. ఐదేళ్లు టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జిగా కొనసాగిన కోరాడ రాజబాబుకు టికెట్ దక్కకపోవడం, జనసేన భీమిలి అభ్యర్థిగా చివరి వరకు టికెట్ కోసం పోరాడిన పంచకర్ల సందీప్‌కు కూడా టికెట్ దక్కకపోవడం ఈ నియోజకవర్గంలో తీవ్ర ప్రకంపనులే సృష్టించాయి. అనూ హ్యంగా ఈ నియోజకవర్గంలో ఆఖరి నిమిషంలో టికెట్ కావాలని పట్టుబట్టిన గంటాకే ఇరు పార్టీల అధినేతలు గంట కొట్టేశారు. దీంతో టీడీపీ కూటమి అభ్యర్థిగా మాజీ మంత్రి గంటా శ్రీనివాస రావుకే టికెట్ కట్టబెట్టారు. గంటాకు టికెట్ దక్కడంపై అటు జనసేన అభ్యర్థి పంచకర్ల సందీప్, ఇటు టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి కోరాడ రాజబాబు తీవ్ర అసంతృప్తితో రగిలి పోయారు. ఓ దశలో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తామని ప్రకటించేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ద్వారా గంటా వారి ఇరువురిని పిలిపించుకొని సర్దిచెప్పి అధికారంలోకి రాగానే తగిన గుర్తింపు ఉంటుందని స్పష్టమైన హామీ అధినేతలు ఇవ్వడంతో ఈ ఇద్దరు నేతలు మెత్తబడినట్లు తెలుస్తోంది. దీంతో భీమిలి నియోజకవర్గంలో వర్గ పోరు లేకుండా గంటా గెలుపు కోసం ముగ్గురు సమిష్టిగా కలిసి పని చేయాలని, అధినేతలు హితబోధ చేయడంతో గంటా తన రాజకీయ మార్కు ప్రదర్శించి వారిద్దరిని తన వద్దకు చేర్చుకునేలా మంత్రాంగం నడిపారు. ఇప్పటికే గంటా నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటన వెలువడిన నాటి నుండి అనేకమంది నేతలు, కార్యకర్తలు టీడీపీ పార్టీలోకి చేరికలు మొదలయ్యాయి. నియోజకవర్గంలో రెండు పార్టీలకు నాయకత్వం వహిస్తున్న వీరిద్దరూ గంటా పక్కన చేరితే ఇక టీడీపీ కూటమి అభ్యర్థిగా పోటీలో ఉన్న గంటా గెలుపు డోకా లేదని కేడర్ భావిస్తుంది. మొత్తానికి గంటా మంత్రాంగం ఫలించింది. భీమిలి నియోజకవర్గంలో ఆర్థికంగా ఈ ఐదేళ్లు వారు చేసిన ఖర్చును భరించేందుకు గంటా నుండి స్పష్టమైన హామీ అధినేతలు ఇప్పించినట్లు కూడా తెలుస్తుంది.

శుక్రవారం గంటా శ్రీనివాసరావు ఇంటి వద్ద ఇరువురు నేతలతో విడివిడిగా చర్చలు జరిపి ఓ అంగీకారానికి వచ్చినట్లు సమాచారం. ఇక కలిసి ఉగాది తర్వాత నియోజకవర్గంలో విస్తృత ప్రచారం నిర్వహించడమే తరువాయిగా మిగిలిందని క్యాడర్ తెలిపింది. ఇరువురు నేతలు గంటాతో కలిసిపోవడంతో ఇక నియోజకవర్గంలో కార్యకర్తలు నేతలు కూడా ఉమ్మడిగానే మరింత విస్తృత ప్రచారానికి సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. వర్గ పోరుకు చోటు లేకుండా భీమిలిలో కూటమి నుండి ముగ్గురు నేతలు ఐకమత్యంగా ప్రచారాన్ని నిర్వహించి వచ్చే ఎన్నికల్లో గంటా గెలుపే ధ్యేయంగా పనిచేసేందుకు సన్నద్ధమైనట్లు సమాచారం.

జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషిచేయాలి

విశాలాంధ్ర - మల్కాపురం: డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా పశ్చిమ నియోజకవర్గంలో ప్రకాష్ నగర్, మల్కాపురం గ్రామ మండలి కాకరలోవ గ్రామాలలోజగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యురాలు, ఎన్ఎఫ్ఐడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు అత్తిలి విమల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌కి నివాళులు అర్పించారు. అనంతరం విమల మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ అంటరానితనం, బడుగు బలహీన వర్గాల గురించి ఉద్యమాలు, పోరాటాలు చేశారని అన్నారు. ఆయన ఎన్నో ఉన్నతమైన పదవులు చేపట్టిన మహానుభావుడు అని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను మరువలేమన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం, లౌకికవాదాన్ని రక్షించుకుందాం, బిజెపి ప్రభుత్వాన్ని తరిమికొడదామని అన్నారు. కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం కార్యదర్శి కాండ్రేగుల సత్యాంజనేయ, సహాయ కార్యదర్శి గుడాల రాంబాబు, సీపీఐ సీనియర్ కామ్రేడ్ నూనెల సూరిబాబు, విశాఖ జిల్లా మహిళా సమాఖ్య నాయకులు గుడాల జయ, పుష్ప, అరుంధతి సేవా సంఘం ప్రెసిడెంట్ నూకరాజు, ఎల్లాజీ, అప్పలస్వామి, కనకరాజు, కూరాకుల శంకర్రావు, వర్మ, జి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్: బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన మహనీయులు డా. బాబూ జగ్జీవన్ రామ్ అని జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున కొనియాడారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డా. బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా జరిగాయి. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కలెక్టర్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంటరాని వారి శ్రేయస్సు కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సమానత్వం కలిగి ఉండాలనే లక్ష్యంతో బడుగు, బలహీన వర్గాలతో పాటు స్త్రీల విద్యకు అధిక ప్రాధాన్యతను ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి కె.రామారావు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భీమిలి: దళిత సామాజిక స్ఫూర్తికి నిదర్శనం, సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనం బాబు జగ్జీవన్ రామ్ అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా శుక్రవారం భీమిలి టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పతివాడ రాంబాబు ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. దళిత ఉద్యమకారుడిగా జగ్జీవన్ రామ్ ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. అలుపెరగని పోరాటంతో స్వాతంత్ర్య ఉద్యమానికి నాంది పలికారని అన్నారు. కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి డి.ఎ.ఎన్.రాజు, టీడీపీ నాయకులు మారోజు సంజీవకుమార్, కొక్కిరి అప్పన్న, జలగడుగుల మురళి, కె.ఎస్.ఆర్.కృష్ణారావు మాస్టర్, కుప్పిల గురుమూర్తి, గండిబోయిన పోలిరాజు, సత్తావు చిన్న, వియ్యపు పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

పీఎం పాలెం: అణగారిన వర్గాల పెన్నిధి పరిపాలనా దక్షుడు మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు పేర్కొన్నారు. భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఎండాడ లా కాలేజీ రోడ్‌లో గల వైసీపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కోలా గురువులు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ముందుగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ కులవివక్షపై బాబూజీ తిరుగుబాటు బావుట ఎగురవేశారని తెలిపారు. వైసిపి విశాఖ జిల్లా ఎస్సి విభాగం బోని శివరామకృష్ణ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో నగర మేయర్ హరి వెంకట కుమారి, శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి రెడ్డి, వీఎమ్మార్డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి, మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ పరిశీలకులు చింతలపూడి వెంకటరామయ్య, పీలా ఉమారాణి, పార్టీ నాయకులు వంకాయల మారుతీ ప్రసాద్, కే.రామన్న పాత్రుడు, అల్లంపల్లి రాజబాబు, అప్పన్న, వానపల్లి ఈశ్వరరావు, దాసరి రమేష్, మంచా మల్లేశ్వరి, పిల్ల సుజాత సత్యనారాయణ, దేవరకొండ మార్కండేయులు (మహమ్మద్ ఇబ్రహీం) డేవిడ్, వై.స్వర్ణ మణి తదితరులు పాల్గొన్నారు.

విశాఖ క్రైమ్: స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలు అందించిన స్వర్గీయ డా.బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి సందర్భంగా నగర కమీషనర్ కార్యాలయంలో పోలీసు ఉన్నతాధికారులతో కలిసి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీపీ డా. రవిశంకర్ పాల్గొని జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. ఆయన నడిచిన బాట, ఆయన అనుసరించిన ఆదర్శాలు, చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తు చేసుకుంటూ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర పోలీసు ఉన్నతాధికారులు, ఆర్మడ్ రిజర్వ్ అధికారులు, నగర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆనందపురం: వేములవలస పంచాయతీ ఎస్సీ కాలనీలో మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా సింహాద్రి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర దళిత నాయకులు, ఉమ్మడి రాష్ట్ర మాల మహానాడు వ్యవస్థాపకులు భాగం గోపాలరావు హాజరయ్యారు. ముందుగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గోపాలరావు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ బీహార్ రాష్ట్రం ససారం నియోజకవర్గం నుంచి 12 సార్లు లోక్ సభకు ఎన్నికయ్యారన్నారు. రైల్వేశాఖ మంత్రిగా ఉన్నప్పుడు లక్షలలో దళితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఏకైక వ్యక్తి ఎన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక దళిత సంఘాల నాయకులు, ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

పెందుర్తి: బాబు జగ్జీవన్ రామ్ అందరికీ ఆదర్శప్రాయుడని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు అన్నారు. శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా నగరంలో బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళు లర్పించారు. అణగారిన వర్గాల పెన్నిధి,పరిపాలన దక్షుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని స్వాభిమానానికి, కార్య దీక్షకు, పోరాట పటిమకు, సంస్కర్త హృదయానికి, గొప్ప నాయకత్వానికి ప్రతీక బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ప్రత్యేకంగా కుల రాజకీయ వివక్షలపై బాబూజీ తిరుగుబాటు బావుట ఎగుర వేసి అగ్రశ్రేణి నాయకులకు సైతం స్ఫూర్తినిచ్చే ఆదర్శ వ్యక్తిత్వం బాబు జగ్జీవన్ రామ్‌దే అని అన్నారు. బాబుజికి ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ డిపార్ట్మెంట్ ఓబిసి చైర్మన్ మూల వెంకటరావు విజ్ఞప్తి చేశారు.

గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 91వ వార్డు బాజీ జంక్షన్ ఎస్సీ కాలనీలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ చేతుల మీదుగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుమారి కళ్యాణ మండపంలో జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో 89, 90, 91, 92 వార్డులకు సంబంధించిన ఆటో యూనియన్ నాయకులతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆడారి ఆనంద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు విశాఖ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మీను, ఆడారి ఆనంద్ కుమార్ పోటీ చేస్తున్నందుకు వివిధ సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ మద్దతును తెలియజేశారు. చంద్రబాబు వాఖ్యలపై మండిపడుతున్న యావత్ ఆంధ్రప్రదేశ్ ఆర్య వైశ్యులు మొన్న రావులపాలెం సభలో ప్రసంగిస్తూ కిరాణా షాపులో "గంజాయి" అమ్ముతున్నారన్న దుర్మార్గపు పదజాలాన్ని ఖండించారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ విశాఖపట్నం జిల్లా డైరెక్టర్ గునిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైశ్యులను ఏనాడూ ఏరకంగానూ ఆదరించని నిరంకుశ మనస్తత్వం కలిగిన చంద్రబాబుకు మాట్లాడే హక్కు లేదని దుయ్యబట్టారు.

వీపీఏలో జాతీయ మారీటైం దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ప్రతి ఏటా ఏప్రిల్ 5వ తేదీన జరుపుకునే జాతీయ మారీటైం (సముద్రయాన) దినోత్సవాన్ని విశాఖపట్నం పోర్టు అథారిటీలో ఘనంగా నిర్వహించారు. మారిటైం దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ రంగంలో విశేష సేవలు అందించిన సిబ్బందిని ఘనంగా సత్కరించడం ఆనవాయితీగా వస్తోంది. డిప్యూటీ కన్జర్వేటర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి చీఫ్ విజిలెన్స్ అధికారి పిఎస్ఎల్ స్వామి ముఖ్య అతిథిగా హాజరై ఈ రంగంలో విశేష సేవలు అందించి అసువులు బాసిన సిబ్బందికి నివాళులు అర్పించారు. అనంతరం పోర్టు ఫ్లీట్ ఆఫ్ టగ్స్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. దేశ ఆర్థిక వృద్ధిలో సముద్రయాన రంగం కీలక భూమిక పోషిస్తోందని అన్నారు. రవాణారంగంలో సముద్ర యానం, నౌకాయానం అనేవి సులువు, చౌకైన రవాణా మార్గాలని అన్నారు. మేజర్ పోర్టులలో అత్యధికంగా సరుకు రవాణా చేస్తూ విశాఖపట్నం పోర్టు సముద్రయాన రంగంలో తనదైన పాత్రను పోషిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేష్ మిట్టల్, డిఐజి, కోస్ట్ గార్డ్, దుర్గా ప్రసాద్, హెఐఎంటి, పోర్టు అధికారులు పాల్గొ న్నారు. మారీటైం దినోత్సవాన్ని పురస్కరించుకుని స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

సముద్రంలో బోటులో గ్యాస్ సిలిండర్ పేలి 9 మంది మత్స్యకారులకు గాయాలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మత్స్యకారుల బోటులో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. చేపల వేట కొనసాగిస్తుండగా బోటులో గ్యాస్ సిలిండర్ పేలింది. విశాఖ తీరం నుండి 65 నాటికల్ మైళ్ళ దూరంలో ఈ ప్రమాదం సంభవించినట్లుగా తెలుస్తోంది. ప్రమాదంలో గాయాలు పాలైన 9 మంది మత్స్యకారులను హుటాహుటిన ఒడ్డుకు చేర్చి కేజీహెచ్ ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాల పాలైన 5 మంది మత్స్యకారులతో పాటు చిన్న చిన్న గాయాలతో బయటపడ్డ మరో నలుగురు మత్స్యకారులు వైద్య సదుపాయాలు అందించేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. బోటులోని సిబ్బంది సమాచారంతో ఘటనా స్థలానికి ఇండియన్ కోస్ట్ గార్డ్ చేరుకుంది. గాయాలు పాలైన మత్యాకారులను కోస్ట్ గార్డ్ నౌక సిజిఎస్ వీరలో డాక్ యార్డ్‌కి కోస్టుగార్డు రక్షక దళం తీసుకువచ్చారు. శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. క్షతగాత్రులతో డాక్ యార్డు జెట్టీకి కోస్టుగార్డు నౌక చేరుకున్న వెంటనే క్షతగాత్రులను కేజీహెచ్‌కి నావికా దళం ఏర్పాట్లు చేసి తరలించారు.

విశాఖలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెల్ కొనసాగించాలి

కలెక్టరుకు విదసం వినతి

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల సత్వర దర్యాప్తు కోసం గత దశాబ్దాలుగా ఉన్న ప్రత్యేక పోలిసు విభాగం కొనసాగించాలని విదసం ఐక్య వేదిక నాయకులు కలెక్టరును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భగా కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసుల దర్యాప్తుకు ప్రత్యేక సెల్ ఉన్న నేపథ్యంలో పోలీసు అధికారికి కేసు సకాలంలో సమగ్రంగా దర్యాప్తు చేసే నిమిత్తం ఏర్పాటు చేసిన సెల్‌ను ఎత్తివేస్తున్నట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయని, ఈ విభాగం ఎత్తివేస్తే సాధారణ ఏసీపీ దర్యాప్తులో ఆలస్యం అయ్యే అవకాశం ఉందన్నారు. తద్వారా నిందితుల సాక్ష్యాలు తారు మారు చేసే ప్రమాదం ఉందన్నారు. సకాలంలో కోర్టుకి చార్జిషీట్ సమర్పించకపోతే నిందితులకు డీ ఫాల్ట్ బెయిల్ లభించి నేరాలు పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై కలెక్టరు స్పందిస్తూ ఆందోళన చెందవద్దని సెల్ కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సోడా దాసి సుధాకర్, జాజి ఓంకార్, బూల భాస్కరరావు, మందా శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తూర్పులో టీడీపీ జోరుగా ప్రచారం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: నగరంలోని తూర్పు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం 20వ వార్డు కేడీపీఎం స్కూల్ పరిసర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. కరపత్రాలు పంపిణీ చేస్తూ తూర్పు నియోజకవర్గ అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు చేసిన సేవలు, తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో గురించి వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టాభిరామ్, పోతన రెడ్డితో పాటూ స్థానిక వార్డు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నూతన డైరెక్టర్ (ఫైనాన్స్)కు అభినందనలు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: విశాఖ స్టీల్‌ప్లాంట్ డైరెక్టర్ (ఫైనాన్స్)గా బాధ్యతలు స్వీకరించిన సీహెచ్ఎస్ఆర్ వీజీకె.గణేష్‌ను ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ నేతృత్వంలో నాయకులు శుక్రవారం కలిసి అభినందనలు తెలిపారు. ప్లాంట్ ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఆర్థికంగా బలపర్చాలని, కార్మికులకు సకాలంలో జీతాలు ఇవ్వాలని కోరారు. అదే విధంగా కార్మికుల ప్రధాన సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. సంస్థ ప్రగతి కోసం చేపట్టే కార్యక్రమాలకు యూనియన్ తరుపున పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు, నాయకులు కారు రమణ, కొవిరి అవతారం, మంత్రి గోపినారాయణ, జి.ప్రభాకర్రెడ్డి, మోహన్, వీవీ.రమణమూర్తి, పోతయ్యరెడ్డి, గంగవరం గోపి, బి.వరహాలబాబు, సీహెచ్. సుదర్శనం, మింది దేముడు, ఎస్‌పి.నాయుడు, మధు, జి.అప్పలరెడ్డి పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - కొమ్మాది: మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ పంచముఖ ఆంజనేయ, శ్రీ షిర్డీ సాయినాథ సహిత శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో శోభకృత్ నామ సంవత్సరం కృష్ణ పక్షం ఏకాదశి శుక్రవారం శ్రీదుర్గాలమ్మ అమ్మవారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో పెందుర్తి వాస్తవ్యులు అప్పలరాజు, సత్యవతి దంపతుల ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన పులిహోర ప్రసాదంను భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు పంపిణీ చేశారు. పద్మశాలి ఆత్మీయ సేవా సంఘము పి.ఎం.పాలెం వారి ఆధ్వర్యంలో రమ్య పేరడైజ్ ప్రొప్రెటర్ మారోతి తిరుపతిరావు ఆర్థిక సహాయంతో శ్రీ దుర్గాలమ్మ ఆలయం ఎదురుగా మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. దుర్గాలమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, ఆలయ అర్చకులు పట్నాల హరి ప్రసాద్, పద్మశాలి సంఘ అధ్యక్షులు కొప్పల నాగేశ్వరరావు తదితరులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ సభ్యులు బేత అప్పల కుమార్, స్వార్ణంపూడి గణేష్, యన్.షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న జీవీఎంసీ కమిషనర్

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారిని జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ దర్శించుకున్నారు. కార్య నిర్వహణాధికారి ఎస్.శ్రీనివాసమూర్తి పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. కప్ప స్తంభం ఆలింగనం చేసుకుని, స్వామివారికి తమ గోత్ర నామాలతో సంకల్పం చేయించారు. ఈఓ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

18 నుండి ఆర్జిత సేవలు రద్దు

విశాలాంధ్ర - సింహాచలం: పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం సింహాద్రి అప్పన్న వార్షిక తిరు కల్యాణ మహోత్సవాలు ఈనెల 18వ తేది నుండి 24 వరకు జరుగ నున్నాయి. 9న ఉగాది వేడుకలు, పంచాంగ శ్రవణం, స్వామివారి ఉదుపురాట ఉత్సవం జరగనుంది. నేటి నుండి సింహాద్రి నాధుని పెళ్లి పనులు ప్రారంభం అవుతాయి. తిరు కల్యాణ మహోత్సవాలు సందర్భంగా 18 నుండి 23వ తేదీ వరకు అన్ని ఆర్జిత సేవలు రద్దు చేస్తున్నట్లు అధికార, వైదిక వర్గాలు తెలిపాయి. అదేవిధంగా కొండపైన గంగదార వద్ద ఉన్న సీతారామ ఆలయంలో 17వ తేదీన శ్రీరామ నవమి, పట్టాభిషేకం వేడుకలు జరగనున్నాయి.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

విశాలాంధ్ర-గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 89వ వార్డ్‌లో తెదేపా, జనసేనల ప్రచారం జోరుగా సాగుతోంది. టీడీపీ ఎమ్మెల్యే గణబాబు ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. శుక్రవారం స్థానిక కొత్తపాలెం, నాగేంద్ర కాలనీలో ప్రచారం నిర్వహించారు. అంతకుముందు ఇంటింటికీ తిరుగుతూ టీడీపీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే విశాఖలో పంచగ్రామాలు భూ సమస్య, నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరిస్తానని గణబాబు అన్నారు.

రోడ్డు ప్రమాదంలో గర్భిణీకి గాయాలు

విశాలాంధ్ర - పద్మనాభం: తునవలస చిన్నాపురం మధ్యలో ద్విచక్ర వాహన ప్రమాదంలో ఓ గర్భిణీ గాయాల పాలైంది. పద్మనాభం పోలీస్ స్టేషన్ వారు తెలిపిన వివరాల మేరకు శంకర్రావు, అతని భార్య కుమారుడు మోటార్ సైకిల్‌పై వెళుతుండగా ఫిర్యాదుదారుడు ద్విచక్ర వాహనాన్ని వెనకనుంచి వస్తున్న వేరే ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో అదుపు తప్పి కారును ఢీకొట్టి కింద పడిపోయారు. దీంతో గర్భిణీకి గాయాలయ్యాయి. వెంటనే 108లో ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన చికిత్స నిమిత్తం విజయనగరం వెంకటరామా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జోరుగా ఎంవీవీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: తూర్పు నియోజకవర్గంలో పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ జోరుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. శుక్రవారం విశాఖ స్థానిక జీవీఎంసీ 17వ వార్డు ఎంవీపీ కాలనీ సెక్టార్-08లో నిర్వహించిన ఎన్నికల ప్రచారం వార్డు కార్పొరేటర్ గేదెల లావణ్య నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంవివి మాట్లాడుతూ విద్య వైద్య రంగాలలో ఎంతో అభివృద్ధి సీఎం జగన్ మోహన్ రెడ్డి చేశారన్నారు. బడుగు బలహీన వర్గాలకి ఇచ్చిన హామీలు మేరకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించారన్నారు. ఈరోజు పెన్షన్ దారులకు పెన్షన్లు సచివాలయ వ్యవస్థ ద్వారా ఇవ్వకుండా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసి వృద్ధులకు వికలాంగులకు ఇతరులకు పెన్షన్లు ఆపేసారన్నారు. అదేవిధంగా బీచ్ రోడ్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు పార్టీ శ్రేణులు, అభిమానులు,పలు కార్పోరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
విశాఖపట్నం
పేజి : 2
శనివారం 6, ఏప్రిల్, 2024

కూటమి అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : టీడీపీ ,జనసేన, బీజేపీ ఉమ్మడి సమావేశం శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విశాఖ పార్లమెంట్ కు ప్రత్యేక మేనిఫెస్టో ను శ్రీ భరత్ విడుదల చేసారు. విశాఖ పార్లమెంట్ కూటమి ఎంపీ అభ్యర్థి శ్రీ భరత్ మాట్లాడుతూ పొత్తు గెలవాలి పాలన మారాలి అనే నినాదం తో మేనిఫెస్టో రూపొందించాం అన్నారు. ఐదు సంవత్సరాలు రాష్ట్రంలో దుర్మార్గపు పాలన నడిచిందన్నారు. వైసీపీ పాలన లో రాజకీయ నాయకులు ప్రశ్నించే హక్కును కోల్పోయారని, చంద్రబాబు కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక అక్రమంగా జైల్ లో పెట్టారని ఆరోపించారు. విశాఖ పార్లమెంట్ లో లోక్ సభ , ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో కూటమి అభ్యర్థుల మంచి మెజారిటీతో గెలుస్తారు అని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు తమ పిల్లలు భవిష్యత్ కోసం ఆలోచించి రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలన్నారు. టీడీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి మాట్లాడుతూ మూడు పార్టీల తో ఉమ్మడి సమావేశం నిర్వహించామని, ఈ సమావేశం లో ఎన్నికలకు సంబంధించి ఐదు అంశాలు పై చర్చించడం జరిగిందని, జగన్ అన్యాయంగా, అక్రమంగా దోచుకున్న డబ్బు తో రానున్న ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారు అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలను తామే ఇస్తున్నామని జగన్ అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారు అని ఎద్దేవా చేశారు. జగన్ చేసిన 12 లక్షల కోట్ల అప్పులు చేసి 2 లక్షల కోట్లు మాత్రమే ప్రజలకు పంచారు అని తెలిపారు . బీజేపీ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో అద్భుతమైన విజయం సాధిస్తాం అని అన్నారు. జగన్ విశాఖ లో ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టారని, మద్యం విక్రయాలు చూపించి జగన్ అప్పు తెచ్చారన్నారు. జనసేన నాయకులు బొలిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ అరాచక పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడాలని మూడు పార్టీలు కలిసి ముందుకు వెళ్తున్నాయని, విశాఖ పార్లమెంట్ కూటమి ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ అత్యధిక మెజారీ తో గెలుస్తారన్నారు. ఈ కార్యక్రమం లో కూటమి అభ్యర్థులు వెలగపూడి రామకృష్ణ బాబు, పల్లా శ్రీనివాస్, పి విష్ణుకుమార్ రాజు, జనసేన నాయకులు బొలిశెట్టి సత్య శివప్రసాద్ రెడ్డి, ఉషా కిరణ్, బిజెపి నాయకులు మేడపాటి రవీంద్ర , విజయానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు

అపోలోలో విజయవంతంగా అరుదైన క్యాన్సర్ చికిత్స

విశాలాంధ్ర - విశాఖ సిటీ: అపోలో ఆసుపత్రిలో ఓ రకమైన క్యాన్సర్ వ్యాధికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో క్యాన్సర్ చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్టు ఆసుపత్రి వైద్యులు సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ హేమాటో అంకాలజిస్ట్ డాక్టర్ రాకేష్ రెడ్డి బోయ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వారు మీడియాతో మాట్లాడుతూ సీఏఆర్టీ సెల్ థెరపీతో లింఫోమా క్యాన్సర్‌పై ఓ మహిళా విజయం సాధించింది అన్నారు ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, తమిళనాడు, కర్ణాటక, ఈశాన్య రాష్ట్రాలలోనే మొట్టమొదటిసారిగా ఒక వ్యక్తి క్యాన్సర్ రహితరాలిగా విజయవంతంగా ప్రకటించబడిన కేసు ఇదన్నారు. విజయనగరం జిల్లా బొబ్బిలి ప్రాంతానికి చెందిన రెడ్డి లలిత అనే మహిళ కి రిఫ్రాక్టరీ డిఫ్యూజ్ లార్జ్ బి-సెల్ లింఫోమా (డి ఎల్ బి సి ఎల్) ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు. దీంతో విశాఖపట్నంలోని అపోలో క్యాన్సర్ సెంటర్లో సీఏఆర్టీ సెల్ థెరపీ చేయించుకునేలా సూచించామన్నారు. లలిత కేసుకు వ్యాధి యొక్క వక్రీభవన స్వభావం కారణంగా భిన్నమైన విధానం అవసరమని నిర్ణయించామన్నారు. సీఏఆర్-టీ సెల్ థెరపీ అనే చికిత్సా విధానం ఈ రోగికి "క్యాన్సర్ రహితంగా" అయ్యే అవకాశాన్ని అందిస్తుందని భావించి చికిత్స అందించామన్నారు. ఆమెను కాన్సర్ రహితంగా చేయడానికి మిగిలిన ఏకైక విధానం సీ ఏఆర్-టీ సెల్ థెరపీ. ఇది చాలా వినూత్నమైన చికిత్స అని, ఈ అధునాతనమైన చికిత్స దేశంలో కొన్ని సెంటర్లో మాత్రమే చేసే సామర్థ్యం ఉండడం , ఇది మన విశాఖలో అపోలో క్యాన్సర్ సెంటర్ లో అందుబాటులో ఉండటం ఈ ప్రాంత రోగులకి ఒక మంచి పరిణామం అని డాక్టర్ రాకేష్ రెడ్డి అన్నారు.

గుంటూరు ముమ్మర ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - పెందుర్తి: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా పెందుర్తి నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న విశాఖ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ఏపీ గిడ్డంగుల శాఖ మాజీ డైరెక్టర్ గుంటూరు వెంకట నరసింహారావు శుక్రవారం పెందుర్తిలో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఉదయం 6 గంటల సమయంలో జూనియర్ కాలేజీ ఆవరణలో వాకర్స్ క్లబ్ అసోసియేషన్ సభ్యులతో సమావేశమై తన అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. స్థానికుడునైన తనకు ఇక్కడ సమస్యలన్నీ తెలుసునని వాటిని పరిష్కారించే శక్తి సామర్థ్యాలు తనకే ఉన్నాయని వారికి వివరించారు. పెందుర్తి మండలం సరిపల్లి గ్రామంలో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వాకర్స్ క్లబ్ సభ్యులు శేఖర్, చంద్రశేఖర్, అన్నపూర్ణ శేఖర్, అవగడ్డ నాయుడు, కృష్ణ తదితరులు ఉన్నారు.

గంటా సమక్షంలో చేరిన మన్యాల సోంబాబు, అనుచరులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: భీమిలి టీడీపీ కూటమి అభ్యర్థిగా గంటా శ్రీనివాసరావు ప్రకటన తర్వాత ఆ నియోజక వర్గంలో అనూహ్యంగా మార్పులు చోటు చసుకుంటున్నాయి. వైసీపీ నుండి పెద్ద ఎత్తున నాయకులు కేడరు టిడిపి పార్టీలో చేరుతున్నారు. అందులో భాగంగా జీవీఎంసీ పరిధిలోని 4వ వార్డు మాజీ కార్పొరేటర్ మన్యాల సోంబాబు ఆయన అనుచరులతో అధిక సంఖ్యలో శుక్రవారం మాజీ మంత్రి భీమిలి టిడిపి కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు ఇంటి వద్ద శ్రీనివాసరావు సమక్షంలో టీడిపి పార్టీలో చేరారు. మరికావలస గ్రామ పెద్ద ముచ్చి రామునాయుడు, సాయిరాం కాలనీ నుండి గురుగుపల్లి యోగేష్‌రావు వాళ్లు అనుచరులతో తెలుగుదేశం పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత, వార్డు అధ్యక్షులు నాగోతి వెంకట సత్యనారాయణ, మొల్లి లక్ష్మణరావు, వాండ్రసి అప్పలరాజు, నమ్మి శ్రీనివాస్, వార్డ్ సెక్రటరీ ఈగల రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ జంక్షన్‌లో ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో వేములవలస గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైయస్సార్సీపి పార్టీ అభ్యర్థులను గెలిపించి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో మండపార్టీ అధ్యక్షుడు బంక సత్యం , జడ్పీటీసీ కోరాడ వెంకటరావు, గండ్రెడ్డి శ్రీనివాస్, ఎంపీటీసీ కోరాడ అచ్యుత రాంబాబు, మాజీ సర్పంచ్ కోరాడ అప్పల స్వామి నాయుడు, దొంతల గోపి కృష్ణ, సత్యనారా యణ, కె పి రాజు, కడగల్ల నారాయణరావు, తాడి పైడిరాజు, దొంతల రమణమ్మ , పతివాడ నర్సింగ్ రావు,బోధ నారాయణఅప్పడు పాల్గొన్నారు.

దక్షిణంలో మహిళల విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: మహిళా కార్యకర్తల హుషారుతో వైస్సార్సీపీ ఎన్నికల ప్రచారం హోరెత్తింది. వైఎస్సార్సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మి, విశాఖ దక్షిణ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ ల నేతృత్వంలో శుక్రవారం ఎగువ రెల్లి వీధి, దిగువ రెల్లి వీధి, ప్రాంతాలలో జరిగిన రోడ్ షో నిర్వహించారు. విశాఖ వైస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి బొత్సఝాన్సీ లక్ష్మి మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో వున్న నాయకులకు జగన్మోహనరెడ్డి ఎంపీ, ఎం ఎల్ ఏ అభ్యర్థులుగా ప్రకటించారాని మాకు అవకాశం ఇస్తే సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. సంక్షేమపాలనతో సమకాలీన పాలకుల్లో జగనన్న ను చేరుకున్న వారు ఎవరూ లేరని అన్నారు. కార్యక్రమంలో ఎం ఎల్ ఏ వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజా దర్బార్ నిర్వహిస్తూ ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించానన్నారు. కార్యక్రమంలో జిల్లా వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు మాట్లాడుతూ ఉన్నత విద్యావంతురాలయినా ఎంపీ బొత్స ఝాన్సీ లక్ష్మి ని ఎన్నుకుని విశాఖ అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు.వైస్సార్సీపీ దక్షిణ నియోజక వర్గ పరిశీలకులు ద్రోణంరాజు శ్రీవాత్సవ,కార్పొరేటర్ జానకి రామ్, ఏ వి ఎస్ రాజు, వద్దాది అశోక్ కుమార్, వాసు, గణగళ్లరామరాజు, గోస్వామి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమన్వయ సమావేశాలు

విశాలాంధ్ర - పెందుర్తి: హిందుత్ అసెంబ్లీ నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ తెలుగుదేశం పార్టీ నాయకుల సమన్వయ సమావేశాలు జోరుగా సాగుతున్నాయి. బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాస్ నాయుడు, నియోజకవర్గ కన్వీనర్ గొర్లె రామానాయుడు, ఎన్నికల ఇంచార్జ్ పట్టాభి ప్రసాద్ తదితర నాయకులు శుక్రవారం పరవాడ మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండల పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలతో సమావేశమై ఎన్నికల వ్యూహాలపై చర్చించారు. అనంతరం గొర్లెవానిపాలెం జనసేన కార్యాలయంలో ఆ పార్టీ నాయకులతో చర్చించారు. ఆ తర్వాత పి బోనంగి గ్రామాల్లో ప్రకటించి సర్పంచ్ మాజీ సర్పంచ్ తెలుగుదేశం నాయకులతో సమావేశం అయి ఎన్నికల్లో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆ తర్వాత వెన్నెల పాలనలో నూతనంగా నిర్మించిన దుర్గమ్మ గుడిలో అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబుతో కలిసి స్టీల్ ప్లాంట్ సమీపంలోని మదీనాబాదులో జనసేన నాయకులతో సమావేశం అయినారు. అక్కడినుండి ఇస్లాంపేట చేరుకొని ముస్లింలు ఇచ్చిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఏషియన్ పెయింట్స్ బ్రాండ్ అంబాసిడర్‌గా విరాట్ కోహ్లీ

విశాలాంధ్ర - విశాఖపట్నం : భారత్‌లో అగ్రగామి పెయింట్, డెకార్ కంపెనీ ఏషియన్ పెయింట్స్ కొత్తగా లాంచ్ చేస్తున్న 'నియో భారత్ లాటెక్స్ పెయింట్'కు క్రికెట్ ఐకాన్ విరాట్ కోహ్లీని బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించుకున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏషియన్ పెయింట్స్ లిమిటెడ్, ఎండీ, సీఈవో అమిత్ సింగల్ మాట్లాడుతూ నియో భారత్ లాటెక్స్ పెయింట్ వినియోగదారుల అవసరాలను అనుగుణంగా ఉంటుందన్నారు. విరాట్‌తో కలిసి పని చేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ విన్నూత్న బ్రాండ్‌కు కోహ్లి అంబాసిడర్‌గా వచ్చి మాలో ఉత్సాహాన్ని పెంచుతున్నారని తెలిపారు. ఆయన వ్యక్తిత్వం నవభారతపు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందన్నారు. కోహ్లి ప్రభావం ఈ వినూత్న ఉత్పత్తికి చక్కగా కలిసి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నియో భారత్ పెయింట్ కేటగిరీని పునర్నిర్వచించడమే కాకుండా భారతదేశంలో పరిశ్రమ వృద్ధికి బాసటగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా విరాట్ కోహ్లీ మాట్లాడుతూ గొప్ప విలువలకు ప్రసిద్ధి చెందిన బ్రాండ్‌తో అనుబంధం కలిగి ఉన్నందుకు సంతోషిస్తున్నానన్నారు. ఏషియన్ పెయింట్స్ కేవలం ఒక బ్రాండ్ మాత్రమే కాదని, ఇది నాకు క్రికెట్ లాంటిదని తెలిపారు. ప్రతి భారతీయుడి ఇంట్లో భాగం కావడం వల్ల మన జీవితాలలో ఉల్లాసాన్ని కలిగిస్తుందన్నారు. ఈ నవీన మార్పుల గమనంలో అడుగులు కలుపుతూ, ఏషియన్ పెయింట్స్ నియో భారత్ లాటెక్స్ పెయింట్‌ను ప్రారంభించడంలో భాగస్వామి అవుతున్నందుకు గౌరవంగా ఉందన్నారు.

గాయత్రిలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - కొమ్మాది: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గాయత్రి విద్యా పరిషత్ వైద్య కళాశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. సెక్రటరీ ప్రొఫెసర్ సోమరాజు, డీన్ డాక్టర్ ఎస్. సుబ్బారావు, డైరెక్టర్ డాక్టర్ సత్య వరప్రసాద్, సూపరింటెండెంట్ డాక్టర్ ఏ రంగారావు, అనంత్, శిరీష్, మనిమల, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఎవరికైనా రక్తం అవసరమైతే వెంటనే 7675808026కు సంప్రదించాలని కోరారు.

బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను సంస్థ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి సంస్థ ఆపరేషన్స్ డైరెక్టర్ సి.శ్రీనివాసమూర్తి, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్లు ఎం.రామకృష్ణ, ఓ.సింహాద్రి, జె.శ్రీనివాసరావు, బి.రామచంద్ర ప్రసాద్, ఎస్.మనిలమణి, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జీవీఎంసీలో

బాబూ జగ్జీవన్ రామ్ ఈ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, వారు అందరికీ స్ఫూర్తి ప్రదాతని, ఆదర్శనీయులని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్‌తో కలిసి బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలను సమర్పించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ దేశానికి బాబూ జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి.సన్యాసిరావు, ఎస్ .ఎస్. వర్మ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఇ.వాసుదేవ రెడ్డి, సెక్రటరి పి.నల్లనయ్య, పిడి-యుసిడి కె.వి .పాపునాయుడు, డి.ఇ.ఇ. సత్యనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి.పద్మజ, ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: ప్రపంచంలోనే అత్యధిక కాలం నిరంతరాయంగా ప్రజాప్రతినిధిగా పనిచేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జాతీయ సేవా పథకం సెమినార్ హాల్లో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవంలో ఆమె మాట్లాడుతూ- భారత దేశంలో హరిత విప్లవానికి నాంది పలికిన ప్రముఖుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. కార్మిక హక్కుల పరిరక్షకుడిగా, భారత్- పాక్ యుద్ధంలో భారతదేశానికి విజయాన్ని చేకూర్చి పెట్టిన రక్షణ మంత్రిగా ఆయన సేవలు మరువలేనివని అన్నారు . అంతకుముందు ఆమె జిల్లాలోని ఇతర ప్రోగ్రాం అధికారులతో కలసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, అంజలి ఘటించారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కో- ఆర్డినేటర్ డాక్టర్. ఎస్. హరినాథ్, ప్రోగ్రాం అధికారి వై. అనసూయదేవి తదితరులు బాబు జగ్జీవన్ రామ్ కు నివాళులర్పించారు.

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా విశాఖ

- ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కేఏ పాల్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా విశాఖను తీర్చిదిద్దుతామని ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కేఏ పాల్ పేర్కొన్నారు. ఆయన రైల్వే న్యూ కాలనీలో గల పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. విశాఖను రాజధానిగా తమ పార్టీ తరపున ప్రకటిస్తున్నామన్నారు. తాను విశాఖ వాసినే అని గుర్తు చేశారు. వైఎస్సార్, చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్రను నిర్లక్ష్యం చేశారు అన్నారు. రుషి కొండలో కొండ మాయం చేశారని, తాను విశాఖ ఎంపీగా గెలిస్తే విశాఖను అభివృద్ధి చేసి చూపిస్తాను అన్నారు. ఉత్తమ పర్యాటక నగరంగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. విశాఖను డ్రగ్స్ సిటీగా మార్చారని, డ్రగ్స్ సరఫరా చేసింది మీరంటే మీరే అని టీడీపీ, వైసీపీ పరస్పరం ఆరోపణలు చేసుకున్నాయన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తున్నారు అని మండి పడ్డారు. సిఎం జగన్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాసిన ఉత్తరానికి ప్రధాని మోడీ బదులు ఇవ్వలేదన్నారు. విశాఖలో పోలీసులు చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు అని ఎన్నికల సంఘంకి ఫిర్యాదు చేశాను అన్నారు. మీడియా సమావేశంలో పార్టీ నాయకులు యేసు పాదం, జిలకర్ర రవీ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్‌గా సిరిపురపు కృష్ణ మోహన్ ఎన్నిక

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ వైస్- చైర్మన్‌గా విశాఖ నగరానికి చెందిన సిరిపురపు కృష్ణ మోహన్ ఎన్నికయ్యారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడు అయిన ఆలూరి రామి రెడ్డి ఆద్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహణ చేపట్టారు. ఈనెల 5న శుక్రవారం నామినేషన్ దాఖలు చేయడానికి అలాగే ఈనెల 6న శనివారం సదరు ఎన్నికలు జపడానికి నిర్ణయించడం జరిగింది. శుక్రవారం నాడు చైర్మన్ పదవికి నల్లారి ద్వారకా నాథ్ రెడ్డి అలాగే వైస్ చైర్మన్ పదవికి సిరిపురపు కృష్ణ మోహన్ మాత్రమే నామినేషన్ దాఖలు చేసినందున, ఆలూరి రామిరెడ్డి వీరి ఎన్నికను ప్రకటించడం జరిగింది. ప్రతిష్టాత్మక మైన ఈ ఎన్నికల్లో ఉత్త రాంధ్ర నుంచి కృష్ణ మోహన్ కు చోటు దక్కడం పట్ల విశాఖ నగరంతో పాటు రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. విశాఖ నుంచి ఎంపికైన మొదటి వ్యక్తి కూడా ఈయనే కావడం విశేషం. 1985లో ఆయన న్యాయ వృత్తిలోకి ప్రవేశించారు. 38 సంవత్సరాలు గా న్యాయవృత్తి లోనే కొనసాగుతున్నారు. న్యాయవాదుల క్రమశిక్షణ కమిటి చైర్మన్ గా 15 సంవత్సరాలుగా ఉన్నారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా క్రమశిక్షణ కమిటీ కో అప్షన్ మెంబర్ గా 10 ఏళ్ళుగా పని చేశారు. మున్సిపల్ స్టాండింగ్ కౌన్సలర్ గా 12 ఏళ్ళు చేశారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూషటార్ గా 5 ఏళ్లు గా చేశారు. జిల్లా కోర్టులో అనేక కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించారు. ఇదివరకు ఆయన ఏపీ బార్ కౌన్సిల్ 11వ సభ్యునిగా ఈయన ఎన్నికయ్యారు. ఏపీ బార్ కౌన్సిల్ కు కృష్ణమోహన్ నాలుగు సార్లు ఎన్నికయ్యారు. దామోదర సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ జనరల్ కౌన్సిల్ సభ్యునిగా కూడా ఉన్నారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ కు పోటీ చేసిన 107 మందిలో ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి కౌన్సిల్ మెంబర్ గా 27 వ్యక్తి గా పోటీ చేశారు. ఈ క్రమంలోనే కృష్ణమోహన్ ఎన్నికయ్యారు. నేడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ గా ఘంటా రామారావు, వైస్- చైర్మన్ కీర్తి రామజోగేశ్వర రావు , తమ పదవులకు రాజీనామా చేయడంతో రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్, వైస్- చైర్మన్ పదవుల ఎన్నికకు ఏప్రిల్ 1న నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. వేరే నామినేషన్‌లు

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఏప్రిల్ 7న సందర్భంగా "నా ఆరోగ్యం, నా హక్కు" అనే థీమ్‌తో ఈ సంవత్సరం జరుపుకుంటున్నారని పలువురు ఆరోగ్య, ఆహార రంగానికి చెందిన నిపుణులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సమతుల్య ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వడం అవసరమన్నారు. మన ఆహారంలో పోషకమైన బాదంపప్పులను చేర్చుకోవడం వల్ల బ్లడ్ షుగర్ నియంత్రణ, గుండె ఆరోగ్యం, చర్మ ఆరోగ్యం బరువు నిర్వహణ వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించవచ్చునన్నారు. బాదంపప్పులలో విటమిన్ ఈ, మెగ్నీషియం, ప్రొటీన్, రిబోఫ్లావిన్ మరియు జింక్‌తో సహా 15 ముఖ్యమైన పోషకాలు ఉంటాయన్నారు. బాదంపప్పులో ఉండే మెగ్నీషియం, ప్రోటీన్ విటమిన్లు బీ2 , ఈ స్థిరమైన శక్తి స్థాయిలకు దోహదం చేస్తాయిని, అయితే రాగి, జింక్, ఫోలేట్ ఐరన్ రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో సహాయపడతాయన్నారు. అంతేకాకుండా, శక్తి పోషణ యొక్క ఈ పవర్‌హౌస్‌లు , సంతృప్తికరమైన లక్షణాల కారణంగా బరువు నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తాయని, రక్తంలో చక్కెర స్థాయిలపై కార్బోహైడ్రేట్ ఆహారాల ప్రభావాన్ని తగ్గించడంలో సహాయపడతాయని, చెప్పారు. మాక్స్ హెల్త్‌కేర్‌లోని రీజనల్ హెడ్ - డైటెటిక్స్ రితికా సమద్దర్, సోహా అలీ ఖాన్, ప్రఖ్యాత న్యూట్రిషన్ అండ్ వెల్‌నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి తదితరులు ప్రసంగించారు.

బెంగళూరు, ముంబయికి నూతన సేవలతో వర్జిన్ అట్లాంటిక్

విశాలాంధ్ర /విశాఖపట్నం : బెంగళూరుకు తన నూతన రోజువారీ సేవలను ఈ వారం ప్రారంభించి, భారతదేశం పట్ల తాము నిరంతరం నిబద్ధతను కలిగి ఉన్నామని వర్జిన్ అట్లాంటిక్ పేర్కొంది. ఎయిర్‌లైన్ ముంబయికి రెండవ రోజువారీ విమానాన్ని అక్టోబర్ 2024 నుంచి ప్రారంభిస్తున్నామని వెల్లడించింది. ముంబయికి అందుబాటులోకి తీసుకు వచ్చే కొత్త విమానం సేవలతో భారతదేశానికి ఎయిర్‌లైన్ తీసుకువచ్చే ఐదవ రోజువారీ సేవ కానుంది. వర్జిన్ అట్లాంటిక్ 2025 నుంచి భారత్‌కు ఒక మిలియన్ సీట్లను అందుబాటులోకి తీసుకురానుంది. ఇది 2019 నుంచి 350 శాతం సామర్థ్యాన్ని వృద్ధి చేసుకుంటూ వస్తోంది. ఇది విమానయాన సంస్థకు కీలకమైన వ్యూహాత్మక మార్కెట్‌గా భారతదేశ స్థానాన్ని సుస్థిరం చేస్తుండగా, యునైటెడ్ స్టేట్స్ వెలుపల తన అతిపెద్ద వృద్ధి ప్రాంతాన్ని సూచిస్తుంది. కస్టమర్ ఫ్లైయింగ్‌తో పాటు, ఫ్యాషన్, ఫార్మాస్యూటికల్స్ మరియు టెక్ రంగాల నుంచి వస్తువుల తరలింపుకు మద్దతు ఇచ్చే అదనపు సామర్థ్యంతో కార్గో కార్యకలాపాలకు ఈ వృద్ధి భారీ ప్రోత్సాహాన్ని అందిస్తోంది.

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధి శుక్రవారం ఉదయం 9:30 సమయంలో పెందుర్తి నుంచి ఆనందపురం వైపు వస్తున్న మహిళ ద్విచక్ర వాహనంపై అతివేగంగా వాహనం నడపడం వల్ల వ్యక్తిని ఢీకొని ఘటన వెలుగులోకి వచ్చింది, మహిళకు చిన్నచిన్న గాయాలయ్యాయని తెలిపారు. వివరాల్లోకెలితే మండలంలో సొంట్య%శీ% నుండి వస్తున్న బొద్దావు సూర్యనారాయణ(58) తన భార్య చిన్నమ్మలకు భోజనం పట్టుకుని రోడ్డు దాటుతున్న సమయంలో అతివేగంగా వస్తున్న వాహనం ఢీకొన్న ఘటనలో తలకు బలమైన గాయం కావడంతో అపస్మారక స్థితిలోకి సూర్యనారాయణ వెళ్లిపోయారు స్థానికులు సమాచారం మేరకు పోలీసులు విశాఖ కేజీహెచ్ కు తరలించారు అనంతరం చికిత్స పొందుతూ సూర్యనారాయణ మృతి చెందినట్లు తెలిపారు .కుమారుడు నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపతిరావు ఆధ్వర్యంలో ఆనందపురం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.